ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.10.2023 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతీయ వైమానిక దళం ఈ రోజు 91వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది.
2. సిక్కిం వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈ రోజు నుండి కేంద్ర బృందం పర్యటిస్తుంది.
3. ఇజ్రాయెల్ హమాస్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో లెబనాన్ కు చెందిన హెస్బుల్లా ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పై ఈ రోజు రాకెట్లతో దాడులకు పాల్పడ్డారు.
4. ఆఫ్ఘనిస్తాన్‌లో, ఇరాన్ సరిహద్దుకు సమీపంలో సంభవించిన భూకంపంలో సుమారు 120 మంది మరణించారు. వెయ్యి మంది గాయపడ్డారు.
5. వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ఈరోజు చెన్నైలో జరిగే మ్యాచ్ లో ఆస్ట్రేలియాతో భారత జట్టు తలపడుతుంది.

-----------------------------

**REV. INDIAN AIR FORCE**

భారతీయ వైమానిక దళం ఈ రోజు 91వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ లోని బంరౌలి వైమానిక కేంద్రంలో ప్రత్యేక పెరేడ్ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఆ రాష్ట్ర పరిశ్రమల మంత్రి నందగోపాల్ గుప్తానంది, వైమానిక దళ ప్రధాన అధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, కేంద్ర వైమానిక స్థావర జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఎయిర్ మార్షల్ ఆర్ జీకే కపూర్, తదితరులు పాల్గొంటారు. ఈ సందర్భంగా వైమానిక దళ వీరుల విన్యాసాలు ఉంటాయి. తొలిసారిగా మహిళా అగ్ని వీరుల బృందం కూడా ఈ పరేడ్ లో పాల్గొంటుంది. ప్రయాగ్ రాజ్ లో జరిగే వైమానిక ప్రదర్శనలో 10 వైమానిక స్థావరాలకు చెందిన వందకు పైగా యుద్ధ విమానాలను, హెలీ కాప్టర్లను ప్రదర్శిస్తారు.

**NSD**

--------------------------------

**Sikkim floodS**

సిక్కింలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈ రోజు నుండి కేంద్ర బృందం పర్యటిస్తుంది. వ్యవసాయం, రోడ్డు రవాణా, జలశక్తి, ఇంధన వనరులు, ఆర్థిక శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్టాన్ని ఈ బృందం అంచనా వేస్తుంది. కాగా తక్షమ సహాయం కోసం కేంద్ర ప్రభుత్వం అవసరసమైన నిదులను మంజూరు చేసిందని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా వెల్లడించారు. గ్యాంగ్ టక్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయన సమీక్షించారు. సిక్కింలో సాధారణ పరిస్థితి నెలకొనేందుకు కేంద్రం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని ఆయన చెప్పారు. మౌలిక వనరుల పునఃనిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఆయన సూచించారు. సిక్కిం వరదల్లో మరణించిన వారి సంఖ్య 30కి పెరిగింది. వీరిలో 9 మంది సైనికులు కూడా ఉన్నారు. మరో 81 మంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు 2 వేల 5 వందల 63 మంది ప్రజలను రక్షించినట్టు వారు చెప్పారు. 30 పునరావాస కేంద్రాల్లో 7 వేల 25 మంది ప్రజలకు ఆశ్రయం కల్పించినట్టు వివరించారు.

**NSD**

-----------------------------------

**ISRAEL-HAMAS UPDATE**

ఇజ్రాయెల్ హమాస్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో లెబనాన్ కు చెందిన హెస్బుల్లా ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పై ఈ రోజు రాకెట్లతో దాడులకు పాల్పడ్డారు. పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఈ దాడులు చేసినట్టు హెస్బుల్లా ఉగ్రవాదులు ప్రకటించారు. ఈ దాడుల్లో డజన్ల కొద్ది రాకెట్లను ఇజ్రాయెల్ లోని మూడు ప్రాంతాల్లో ప్రయోగించారు. దీనికి ప్రతిగా లెబనాన్ లో ఇజ్రాయెల్ సైనికులు కాల్పులకు పాల్పడ్డారు. లెబనాన్ హెస్బుల్లా ఉగ్రవాదులు ఈ విషయంలో కలుగజేసుకోవద్దని ఇజ్రాయెల్ హెచ్చరించింది.

**NSD**

------------------------------

**REV ISRAEL - MODI**

హమాస్ ఉగ్రవాదుల దాడి విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ కు సంఘీభావం ప్రకటించడంపై ఇజ్రాయెల్ ధన్యవాదాలు తెలియజేసింది. భారత దేశం అందిస్తున్న నైతిక మద్ధతుకు భారతదేశంలో ఇజ్రాయెల్ రాయబారి నావోర్ గిలన్, ఇజ్రాయెల్ కాన్సులెట్ జనరల్ కొబ్బి షోషాని కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సహా పలువురు ప్రపంచ నాయకులు ఇజ్రాయెల్ పై హమాస్ దాడిని ఖండించారు.

అమాయకులైన బాధితులకు భారతదేశం అండగా ఉంటుందని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఉగ్రవాదాన్ని ఎవరు సమర్థించరని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో ఆయన సంభాషించారు. ఇజ్రాయెల్ కు పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హమాస్ దాడిని యూకె ప్రధాన మంత్రి రిషి సునాక్ ఖండించారు.

**NSD**

----------------------------------------

**NT. AFGHANISTAN QUAKE**

ఆఫ్ఘనిస్తాన్‌లో, ఇరాన్ సరిహద్దుకు సమీపంలో సంభవించిన భూకంపంలో సుమారు 120 మంది మరణించారు. వెయ్యి మంది గాయపడ్డారు. పశ్చిమ నగరం హెరాత్‌కు 40 కిలోమీటర్ల దూరంలో 6.3 తీవ్రతతో ఈ భూకంపం సంభవించిందని విపత్తు నివారణ ప్రధానాధికారి మోసా ఆషారి చెప్పారు. ఈ భూకంపంలో చాలా భవనాలు దెబ్బతిన్నాయి. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకున్నట్టు భావిస్తున్నారు. ఇరాన్ సరిహద్దుకు తూర్పున 120 కిలో మీటర్ల దూరంలో ఈ భూ ప్రకంపన కేంద్రం ఉంది. ఈ ప్రదేశంలో 19 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ఏడాది జూన్ లో పక్టికా ప్రాంతంలో 5.9 తీవ్రతతో సంభవించిన భూకంపంలో వెయ్యి మంది మరణించారు.

**NSD**

-----------------------------

**ASIAN GAMES – 0922**

‘ఇస్ బార్ సౌపార్ ‘ అనే నినాదంతో వందకు పైగా పతకాలు సాధించాలన్న లక్ష్యంతో ఏషియన్ గేమ్స్ లో పాల్గొంటున్న భారత బృందం 107 పతకాలు సాధించి రికార్డు నెలకొల్పింది. చైనాలోని హంగ్ జౌ లో జరుగుతున్న ఏషియన్ గేమ్స్ లో భారత బృందం 28 స్వర్ణ పతకాలు, 38 రజత పతకాలు,, 41 కాంస్య పతకాలు గెలుపొందింది. జకార్తాలో 2018లో జరిగిన ఏషియన్ గేమ్స్ లో 70 పతకాలను సాధించిన రికార్డును ఈ సారి భారత క్రీడాకారులు అధిగమించారు. ప్రధాన క్రీడల్లో 100 పతకాలకు పైగా భారత దేశం సాధించడం ఇది రెండో సారి. గతంలో న్యూఢిల్లీలో జరిగిన 2010 కామన్ వెల్త్ క్రీడల్లో భారత దేశం 101 పతకాలను సాధించింది. ఈ సాయంత్రం క్రీడల ముగింపు ఉత్సవం జరుగుతుంది.

**NSD**

-------------------------------

**PREZ ASIAN GAMES**

ఆసియా క్రీడల్లో బంగారు పతకాలు సాధించిన భారత మహిళలు, పురుషుల కబడ్డీ జట్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. భారత పురుషుల క్రికెట్ జట్టు కూడా స్వర్ణం గెలుచుకోగా, పురుషుల డబుల్స్ జంట సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి భారతదేశానికి మొట్టమొదటి బ్యాడ్మింటన్ బంగారు పతకాన్ని సాధించారని రాష్ట్రపతి అన్నారు. 107 పతకాలు సాధించిన క్రీడాకారులను చూసి దేశం గర్విస్తోందని రాష్ట్రపతి అన్నారు.

**NSD**

-----------------

**PM ASIAN GAMES**

ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించిన పురుషుల కబడ్డీ జట్టును ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. వారి సంకల్పం, టీమ్‌వర్క్ భారతదేశానికి కీర్తిని తెచ్చిపెట్టాయని సోషల్ మీడియాలో మోదీ అన్నారు. పురుషుల రెజ్లింగ్ 86 కేజీల ఈవెంట్‌లో దీపక్ పునియా రజత పతకాన్ని గెలుచుకోవడంపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. మొదటిసారి స్వర్ణం సాధించిన పురుషుల క్రికెట్ జట్టును మోదీ అభినందించారు. కాంస్య పతకం సాధించిన మహిళల హాకీ జట్టును కూడా మోదీ అభినందించారు.

**NSD**

-------------------------------

**SWAMINATHAN**

హరిత విప్లవం వచ్చిన తర్వాత అయిదు దశాబ్దాలకు ఈనాడు భారత వ్యవసాయం సాధించిన ప్రగతికి పునాది, డాక్టర్ స్వామినాథన్ కృషిలోనే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త అయిన ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ చేసిన కృషిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన కృషి కారణంగా ఆహారం కొరత ఉన్న దేశం నుంచి స్వావలంబన స్వయం సమృద్ధి సాధించిన దేశంగా భారత్ ఆవిర్భవించిందని ఆయన చెప్పారు నరేంద్ర మోడీ డాట్ ఇన్ బ్లాగ్ లో రాసిన ఒక వ్యాసంలో ప్రధానమంత్రి, మన దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గా ఒక మహానీయుడైన వ్యక్తిని మనం కోల్పోయామని పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**EVE GST COUNCIL MEETING**

జీఎస్టి అప్పిలేట్ ట్రిబ్యునల్, మొలాసిస్, చిరుధాన్యాలపై జీఎస్టికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 52వ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

**NSD**

---------------------------------

**NT. CRICKET-WORLD CUP**

ప్రపంచకప్‌లో భాగంగా చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈరోజు జరిగే మ్యాచ్ లో ఆస్ట్రేలియాతో భారత జట్టు తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది.

నిన్న న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన పురుషుల క్రికెట్ వన్డే ప్రపంచకప్ 2023లో దక్షిణాఫ్రికా 102 పరుగుల తేడాతో శ్రీలంకను ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 428 పరుగుల భారీ స్కోరు చేసింది. జట్టు

తరఫున, వాన్ డెర్ డుస్సెన్, మార్క్‌రామ్, డి కాక్ సెంచరీలు సాధించారు. తదుపరి బ్యాటింగ్ చేపట్టిన శ్రీలంక 44.5 ఓవర్లలో 326 పరుగులకు ఆలౌటైంది.

**NSD**

-----------------------------

**REV. INDIAN AIR FORCE (FOR 11am only)**
On the occasion of 91st anniversary the Indian Air Force is conducting a ceremonial parade at Air Force Station Bamrauli and the Air Display over the Sangam area in the vicinity of the Ordnance Depot Fort in Prayagraj, Uttar Pradesh today. Governor of UP Anandiben Patel is the chief guest on the occasion. State industrial development minister Nand Gopal Gupta "Nandi", Chief of Air Staff, Air Chief Marshal V R Chaudhari, Chief of Defence Staff, General Anil Chauhan, the General Officer in Commanding of Central Air Command, Air Marshal, RGK Kapoor and other dignitaries are also present on the occasion.

**ASIAN GAMES – 0922**
At the Hangzhou Asian Games in China, the Indian contingent finished its campaign by living up to the commitment of "Iss baar 100 paar" with a record haul of 107 medals comprised of 28 gold, 38 silver, and 41 bronze. This outstanding feat surpassed India's previous best of 70 medals at the Jakarta Asian Games in 2018.

This is the second time India has won more than 100 medals in any of the three major Games - the Olympics, the Commonwealth Games, and the Asian Games. They had won 101 medals in the 2010 Commonwealth Games in New Delhi.

Yesterday, On the last day of India's medal action, Indian players won a total of 12 medals, with half of them being gold in sports events like kabaddi, badminton, hockey, and archery. Indian athletes and shooters were the show-stoppers of the Asian Games. Athletic brought India the most 29 medals. On the other hand, Indian shooters brought a total of 22 medals for the nation.

Today, Indian athletes will be seen at the closing ceremony at 5:30 PM (IST) in the evening. **Indian netminder P. R. Sreejesh will be the flag bearer for India.**

**Inter-Ministerial Committee to visit flash flood hit Sikkim to assess damages & provide assistance**

In flash floods hit Sikkim, the death toll rises to 30 including 9 Indian army personnel. State Disaster Management Authority (SSDMA) confirmed that 81 people are still missing after the glacial-fed Lhonak Lake in North Sikkim which triggered a flash flood in the Teesta River basin on the 4th of October.
A total of 1320 houses were severely damaged. Till date, 2563 people have been rescued. Around 7,025 persons have taken shelter in 30 relief camps. Due to flash floods in the Teesta River basin, 13 bridges were washed away.
Yesterday, Minister of State for Home Affairs, Ajay Kumar Mishra chaired a meeting with Sikkim chief secretary, departments, Army, ITBP, BRO, NHIDCL and NHPC at Tashiling Secretariat in Gangtok. Addressing the meeting, Mr. Mishra said that the central government is closely monitoring the situation in Sikkim and all necessary assistance for the state is being provided. He said that the Prime Minister and the Union Home Minister are in constant touch with Sikkim Chief Minister.
He informed that the central government has constituted an inter-ministerial committee comprising senior officers from five ministries, agriculture, road transport & highways, Jal Shakti, energy and finance. The committee will visit Sikkim from today, October 8 to take stock of the ground situation, assess damages, and provide assistance.

**ISRAEL-HAMAS UPDATE-1200**

**Amid ongoing escalation between Israel and Hamas, Lebanon's Hezbollah militant group fired dozens of rockets today at three Israeli positions in a disputed area along the country's border with Syria's Israeli-occupied Golan Heights. The group said in a statement that the attack was in solidarity with the Palestinian people. In response to this, Israel's military fired back at the Lebanese areas and warned Lebanon's Hezbollah movement not to get involved in the fighting.**

**Meanwhile, Israeli Prime Minister Benjamin Netanyahu has threatened to turn Gaza into a deserted island. He asked its residents to leave now.**

Earlier, the Israel Defence Forces launched Operation Swords of Iron after the death toll in the Hamas attack rose to more than 300 and 1,500 injured. In response to the deadly attacks, the Israel Defence Forces launched Operation hitting 17 military compounds and four operational command centres belonging to Hamas in the Gaza Strip killing more than 230 people. Israeli PM Benjamin Netanyahu strongly attacked Hamas and declared war. As per reports, the Israeli Mayor, and head of the Sha'ar Hanegev Regional Council, Ofir Liebstein, was also killed in the deadly rocket fire. Several Israelis have also been held as hostages in Gaza.

Meanwhile, World leaders have also condemned the ghastly attack on Israel by Hamas terrorists. Prime Minister Narendra Modi has expressed solidarity with Israel and said that India's thoughts and prayers are with the innocent victims and their families. US President Joe Biden said that there is never any justification for terrorism, adding that Washington stands firmly with the Government and people of Israel. Biden also held talks with Israeli Prime Minister Benjamin Netanyahu and affirmed full support for Israel's right to self-defence. In a statement, UK PM Rishi Sunak expressed his shock over the attack.

**NT. AFGHANISTAN QUAKE**

In Afghanistan, at least 120 killed and 1,000 injured after a powerful earthquake hit the western part of the country near the Iranian border. The 6.3 magnitude quake struck about 40km from the western city of Herat at around 11:00 local time. Many buildings were damaged, trapping people under rubble and there were at least three powerful aftershocks. The province's disaster management chief Mosa Ashari told reporters that so far more than 1,000 injured women, children, and elderly citizens have been injured and about 120 people have lost their lives. Video footage from Herat Central Hospital showed numerous casualties linked up to portable intravenous drips being treated on the tarmac outside the main building.

Herat is located 120km (75 miles) east of the border with Iran and is considered to be the cultural capital of Afghanistan. An estimated 1.9 million people are believed to be living in the province, according to 2019 World Bank data. Afghanistan is frequently hit by earthquakes - especially in the Hindu Kush mountain range as it lies near the junction of the Eurasian and Indian tectonic plates. In June last year, the province of Paktika was hit by a 5.9 magnitude quake which killed more than 1,000

people and left tens of thousands homeless.<>

**REV ISRAEL - MODI**

**In response to Prime Mminister Narendra Modi's statement on X, Israel's Ambassador to India Naor Gilon stated, "Thank** you @PMOIndia. India's moral support is much appreciated. Israel will prevail." In another post shared on X, Gilon stated, "Israel is under a combined attack from Gaza during the Jewish holiday.

**On Islamist Movement Hamas's launch of attack on Israel, Consulate General of Israel, Kobbi Shoshani thanked Prime Minister Modi, a global leader, for being an important friend and brother to them.**